# వీరస్వర్గంలో హేమాహేమీలు

## 1

జీవిత సంగ్రామంలో అర్గురు శత్రువులతో, గడ్డుసమస్యలతో, క్లిష్టపరిస్థితులతో హోరాహోరి పోరాడి, రణరంగాన అసువులు బాసినేలకొరిగిన హేమాహేమీలంతా వీరస్వర్గానికి చేరారు రణరంగాన నేలకొరిగినవారిని కిల్డ్ యిన్ యాక్షన్ అంటారు. వారె స్వర్గానికేపోతారు.

రంభా రావణ సంవాదమని ఒకఖండకావ్యమున్నది రావణుడు రంభను పడేసివట్టాడు, నేనునీకు వరుసకు కోడల్ని మామయ్యా అవి విడిపించుకోవాలని చూసిందిట రంభ రావణునికి కుబేరుడు సోదరుడౌతాడు కుబేరుని కొడుకు నలకూబరుడు, గొప్ప అందగాడు ప్రేయసి రంభ. ఆవిధంగా కోడలైంది. కానిరావణుడు తన పట్టువదలక హెలగానవ్వి అడిగాడుట.

తండ్రియు కొమరుడు జన్నంబుచేసిన తురుణి

వారే మగుదురు నీకు జన్నం అంటే యజ్ఞం యజ్ఞం చేసినవారు స్వర్గానికిపోతారు. వారికి రంభాసంభోగం లభిస్తుంది. ఇద్దరికి భోగమివ్వాలి నీవు అపుడుబాంధవ్యమేమిటి?

బావయు మరిదియు బవరాన చచ్చిన పడతి వారేమగుదురు నీకు ఒకడు బావ అయితె రెండోవాడు తమ్ముడౌతాడు యుద్ధంలో పోయినవారంతా స్వర్గానికే వస్తారు. అపుడే మౌతావు? దాంతో చాలామందికి నరకతో పనివుండదు. కొందరు అధర్మంగెలవాలని పోరాడుతూ గూడా, యెక్కడన్నా అధర్మ గెలుస్తుందా, దాఖలాలు లేక అనిగూడా అనుకోరు పోరాటమేయిష్టం కర్ణుడూ శల్యుడూ అలాగేపోరాడినేలకొరి

గారు రణరంగాన ధర్మంవేపు పోరాడేవారు, గెలుస్తాము అని
నమ్మకంలేకపోయినా, తమహక్కులకోసం పోరాడుతారు.
భగవంతునిపై భారం వేస్తారు.

అంతానేల మీద పడుకోవాల్సిందే అని ఒకగొప్ప కవి
ప్రేతభూమిని కొనియాడుతూ కవనం అల్లాడు.

నీకు రాజూ పేదా సమానమే దాతా లోభీ సమానమే,
యెట్టివాడైనా యిక్కడికివాగానే, నేలమీద నేలబారుగా శయ
నించాల్సిందే యెంతసమతా భావంనీకు పోషలిస్టువు.

స్వర్గాధిపతి హేమా హేమీలకు సాదరంగా స్వాగతం పలి
కాడు. రండి రండి ఇక్కడ జాగాలేదు అనేయిబ్బందే లేదు.
ఈవిశ్రాంతరాశంలోకి యెంతమందివచ్చినా, యింకాచోటుం
టుంది. మహాత్మా తన దేశీయులకోసం తమస్వాతంత్ర్యంకోసం
పోరాడి, అసువులు గూడా యిచ్చివస్తే, ఆకాలనీకి స్వాతంత్ర్య
మివ్వరాదు వారికి పాలనాశక్తి లేదు, రక్తపుటేఱులు ప్రవహిస్తా
యి వారిబలహీనతలూ కేస్టిజమ్ వాడుకుంటూ, స్వాతంత్ర్యమిస్తా
మని వాగ్దానం మాత్రం చేస్తూ, యేమారుస్తూ, యేమారుస్తూ
మన అధీనంలో వున్న కాలనీని చేయిజారనీయరాదు. అన్న
ప్రధానమంత్రి గూడా యిక్కడికే వచ్చాడు, ఆయనమహ
దాశయం యిచ్చిన ఉపన్యాసంలో వెల్లడైంది. సూర్యుడస్త
మించని సామ్రాజ్యాన్ని యెలిమినేట్ చేయటానికి నేను ప్రైమ్మి
నిష్టర్ని కాలేదు, ఆసామ్రాజ్యాన్ని సుస్థిరంగా వుంచే రాజనీతి
తెలిసిన వాడనగుటచే అయినాను ఇక్కడ అకలిదప్పికలుం
డవు నిద్రతో టైమ్‌వేస్టుగాదు గ్రహాలన్నీ తిరుగుతూనే వున్నా
రాత్రి పగలూ వుండదు యెప్పుడూ వెల్తురే దుస్తులక్కర్లేదు

గనక షాపింగ్‌వుండదు స్వేచ్ఛగా తిరుగుతూ, మబ్బుల్లో విహరిస్తు, మీరు చేసుకున్న సుకృతం అయిపోయేదాకా వుండి యెంజాయ్ చేయచ్చు అప్సరసల నాట్యం చూడచ్చు తుంబురునారదుల ఇన్‌స్ట్రుమెంట్‌ల మ్యూజిక్ వినచ్చు గంధర్వుల గాత్రకచేరీలు వినచ్చు సైట్‌సీయింగ్‌కి అమరావతిలో తిరిగి రావచ్చు వస్తుప్రదర్శనశాలలో కల్పవృక్షం కామధేనువు, లక్ష్మి చంద్రుడూ, అమృతభాండం, విషం ఐరావతం, ఉచ్చైశ్రవం, నవరత్నాలూ చూడచ్చు నందనవనంలో విహరించి పారిజాత పుష్పాలు చూడచ్చు యక్ష కిన్నెర గరుడ జాతులను మీట్ కావచ్చు మహర్షులను మహామునులను దర్శించవచ్చు షట్‌చక్రవర్తులను. మహాదాతలను చూచిరావచ్చు, వాహనం మబ్బే అదే అన్ని చోట్లకీ తీసికెళ్తుంది. అని గైడ్‌లాగా వెంటబెట్టుకెళ్లి కొన్ని చూపాడు పల్చనితెల్లని బట్టలు మందమారుతానికి కదలాడగా స్వర్గీయులు విహరిస్తున్నారు ఇంద్రుడు వెళ్లిపోయాడు మబ్బులు యేరూపం కావాలంటే ఆరూపం ధరించి అందుతాయి విడిపోయి స్వేచ్ఛగా తిరగసాగారు.

ఆలాతిరుగుతున్న యిద్దరు స్వర్గీయ వీరవనితలు లు యెదురెదురుగా తారసిల్లి వాహనాలు దిగారు ఇద్దరివీ తెల్లబట్టలే వెండికిరీటాల్లాగా ముసుగులు జుట్టూజుట్టూ పట్టుకోటానికి వీలు లేకుండా, ముండనం జరిగిన తలలు ఒక హేమాలావూ పొడుగూ హుందాగానడుస్తు, గర్వంగా చూస్తున్నది రెండవ హేమీ కొంచెంపొట్టి అయినా, పెరిగిపోయిన అహం, దర్పం అభిజాత్యం, ఆమె వాడిచూపుల్లో వెల్లడౌతున్నది వెనక చేతులు పెట్టుకుని నడిచేనడక దర్పం చెపుతున్నది.

హేమా నువ్వెక్కడికెలారాగలిగావు? నీ అవినీతి ధనాశా, కొంపలుకూల్చేస్వభావం నీకు రాబందు అని మరోపేరు పెట్టారు. బతికివున్నవాళ్ళనేగాక చచ్చిన వాళ్ళనూ పీక్కుతింటావు యెవరిల్లు ఖాళీగావున్నదా అనిచూసి ఆక్రమిస్తావు దాన్ని స్వంతమనుషులు అమ్మేసేదాక వదలవు ఒకచేయి ఆడిస్తు, రెండోచేయి నడ్డిన వుంచుకున్నది. కిరీటం దిద్దుకున్నది. కొంగు సరిగా దోపుకున్నది.

అబ్బో! ఆచారస్తృత్త అయితొగ్గి యెద్దేవా చేస్తున్నట్టు చేతులు తిప్పింది హేమీ దాష్టికమేయిష్టం ఒళ్లొంచి పనిచేయటం సుతరామూ యిష్టంలేదు. ఇంటి కొచినవాళ్లని యింటి వన్లలో పెట్టేస్తుంది అప్పులపాలై, అవితీర్చాలేక, వున్నకొద్ది ఆస్తి నాపేరపెట్టి అది స్త్రీధనమనే యింటి పెద్దవుంటే, నేనూ అర్షసంప్రదాయంగల దాన్ననిపించుకునే దాన్నే. ఒక్కొక్క చెల్లెలు మొగుడు ఢాం అనగానే మొత్తం ఆస్తికి వారసులు కాగానే నాదగ్గరే వుంటుందని, దాన్ని చేతికింద పెట్టుకుని, దాని ఐవేజు నీచిత్తమొచ్చినట్టు ఖర్చుచేయించావు నాకటు వంటి అవకాశమందలేదు ఇంగ్లీషుపదాలు వేసి లాడాయి వేసుకోటం హేమీకిష్టం తాను చదువుకున్నట్టు శత్రువుకి తెలియాలి.

రేవతి లాగా పెరిగిపోగానేసరా ఒటంటే ధంరాదు. మీ తండ్రికి బలరాముడంటి అల్లుడందలేదు. దొరకలేదు ఇల్లి టరేట్నేహేమా? గుంట ఓనమాలంటే యేమిటో చెప్పచూద్దాం కత్తులువిసురుతున్నటు చూసింది.

నీవయస్సు నీకేమి నేర్పిందే హేమీ? నాకొడుకును నావంటి మీది బంగారమమ్మ చదివించుకుంటే, నువ్వు నీకూతుర్ని వాడికెట్లా అందిస్తావు? వాడిమీద కెలావదులుతావు? గూడెం మనుషులలాగే చేస్తారు నిన్నిక్కడికెలా నెగిడ్చేడో, స్వర్గాధిపతినే అడుగుతా, నువ్వు చేసిన సుకృతమేమిటో తెలియాలి అన్నది ధీమాగా తెలియలేదూ నాపిల్లచుట్టూ తిరుగుతూ, దానికోసం అలమటించిన వాడి కందించాను ముద్దు వచ్చినప్పుడే చంకకెక్కవలె. నీసైకాలజీ నీకొడుక్కి తెలిసిపోయింది నీకొడుకేగా నీ తత్త్వమే తననుగుప్పిట్లో పెట్టుకుని ఆడించాలని చూస్తున్నావని గ్రహించి పెడగావుండాలనే కొత్త పద్ధతి చూశాడు ఆచారవంతురాలివిగదూ తానున్న చోటికి రావని పథకం వేశాడు నీకొడుకు యెక్కడికి పోతై పోలికలు నీబ్రిదరిన్లాకి గతిలేక నాసిస్టర్న్లాకి బోయ్ ఫ్రెండైనాడు. నీతమ్ముడో అహహా! పిటపిటలాడే పిల్లమీదేకన్ను అస్తితోవచ్చిన యేను గంత పెళ్లాముండెగా డిసీల్ చేయటం బ్లడ్లోవున్నది, మువ్వా నన్ను తప్పుపట్టేదీ నావాళ్లెవరూ ఐసిడాకల్ చేయలేదు. అట్టిట్టయితే ఐ సి అనిసాడుతూ గెంతింది హిమీ హేమాచూస్తూ నిలబడింది.

అప్పులైతేనేమిరామరి పొప్పులైతేనేమిరా అప్పుపొప్పు చేసి పప్పు ధప్పుళమెకొడదామురా అన్నాడు యుగంధరుడు. అలాగా భారుభూరూ మంటూ కుతురు పెళ్లివైభవంగా చేసి అప్పుతీర్చలేక ధడుసుకుని తిండివుండదని, మిగిలినకుద్ది ఆస్తి నీకుపులివాడు మాఆయన

హేమాకు రవులుకు పోయిండి. చాలా తెలుసే హేమీకి భూమికి జానెడెత్తులేదు నాబుజాలదగ్గరికి వస్తుది,

నువ్వు నన్ను కడిగేపాటి దానవా? నీతండ్రికి భార్యా హత్యాపాతకమట్టుకున్నది కనకనే, చేతికందివచ్చి మంచి ఉద్యోగంలో వున్న కొడుకు పోయాడు. ప్రమాదవశాత్తూ యెవర్నీ అదుపు చేయక పోతున్నా అనుకుని సన్యసించాడు. సన్యసిసై చుట్టుకున్న కర్మఒదులుతుందా. యెర్రజెండా చూసి రైలాగుతుందా? అని కొట్టబాసికి హేమీమీదకిపోయింది.

మబ్బులచాటున వున్న యింద్రుడు డైలాగులు, వుక్రోషం చూసి నవ్వాడు పెద్దగాలివీచి మబ్బులు పరుగెరుత్తాయి వచ్చగడ్డి వారిద్దరినుధ్యావేశాడు. అదిభగ్గుమన్నాది. అది ఛ్యసినప్పుతూ కొట్టుకోండి బుర్రలు బద్దలు కొట్టుకోండి దాహమివ్వమంటె అరటొన్ను చొప్పు యిద్దరికీ యిచ్చాను దెబ్బలు తాకవు చావరు కసిదీరా కొట్టుకోండ తిట్టుకోండి అని నవ్వుతూ మరోవేపు వెళ్లాడు,

## 2

దేవేంద్రుడు విభిన్న మనస్తత్వాలుగల పుర్రెకోబుద్ధి అనే సామెత గుర్తువచ్చి నవ్వుకుంటు వీరసర్గంలోగూడా యశోవా మృత్యుర్వా అనేసామెత ప్రకారం యిక్కడా కోల్డ్‌నార వాగ్యుద్ధాలు జరుగుతున్నాయి. గెలవటమో లేదా భూమి మీదికి జారటమో అనే ఆవేశంతో పైటింగ్ జరుగుతూనె వున్నది. మబ్బులుతొలగిపోగా ఒకచోట నిలబడ్డాడు హేమా అనే సర్గీయుడు, హేమా అనే స్వర్గస్థురాలు కంటబడ్డారు వాళ్ళమొహాలు యెర్రగావున్నయి ఇక్కడేం చేస్తున్నావు? ఇక్కడికెలా వచ్చావు? నిన్నెవడు రమ్మన్నాడిక్కడికి కొపంతో అన్నాడు.

మీరుభూమి మీదే స్వర్గంసృష్టించుకోగలరు, అనవస రంగా యిక్కడి కెందుకొచ్చారు? ఇక్కడా అందర్నీ డామినేట్ చేయాలనా? లేక యిక్కడగూడా మీస్వత డబ్బా వాయిస్తూ వినిపించాలనా వేనెలావచ్చాను, యెవడు రమ్మన్నాడనా అంటున్నారు! ఒక కార్టూన్ మీరు చూడలేదేమో, సూర్యుడ స్త మించని సామ్రాజ్యాకి ప్రధానమంత్రి యిక్కడికి వచ్చాడు. అప్రధానమంత్రి యెవరిని హియీజ్ ది డెడియస్ట్ యెనిమీ అఫ్ ది యెంపైర్ అని యెలిరిని అన్నాడో ఆయెనిమీ తనజాతికి విముక్తి కలిగించిన లిబరేటర్ అనిబిరుదు పొందినమహాత్ముడూ వచ్చాడిక్కడికి మిస్టర్ గాంధీ! యిక్కడే ం చెస్తునావూ? అనడి గాడు ప్రధాన మంత్రి.

మిస్టర్ ప్రైమినిష్టర్ నువ్వేం చేస్తున్నావిక్కడ? అనడి గాడు మహాత్ముడు.

మీరుగాంగా సంఘాన్ని లెక్కచేయగూడదు బిఫియర్ లెస్ అని హితబోధచేస్తూ నాకు జరగాల్సిన సెరిమోనీ యెగ్గొటి, ఫ్యూడల్ రక్తం మీరూ నన్ను క్రీతదాసిగా మార్చగలిగారని. యిక్కడా వెరవలా మీకు? ఇక్కడ ఆకలీ, దప్పికా నిద్రాలేవు, అవి గాక సెక్యూరిటీ కోసంగూడా వంగివుండాల్సి వచ్చింది యెటువంటి సెక్యూరిటీ యిచ్చారు యిస్తున్నానని భ్రమకల్పిం చారు. పరాయి మగవాడిని అతిథిగా యింట్లో వుంచి, మరొక మిత్రునికి భోజనం కారియర్లోసద్దిపంపమని ఆర్డరిచ్చి కాజువల్ లీవు మీద, ఆత్మీయులను బతికించుకోటాని, హనుమంతుడు సంజీవిపట్టుకు వెళ్తున్నటు ఆకాశయానం చేస్తూ వెళ్ళేవారు. నౌకర్లూ పనివాళ్లూ బంధువులూ, అందరూ నామీద దాష్టీం చేయటమే, మొగుడు ముండాఅంటే ముష్టివాడొచ్చి ముండా

ముష్టివేయి అన్నాడట అరె నా సెక్యూరిటీ ఇంకపల్లాపాలాడి వంతసేపూ అతిశయోక్తులే దొర్లెవి స్వభావోక్తి లేనేలేదు సత్యం చెప్పాలని వుంటే, నా వాళ్ళ లోపాలూ తప్పులూ యేరితెచ్చి చెప్పేవారు, నిద్రపోతూ గూడా.

మేమంతా గొప్పవాళ్ళం, యెవరికీ అపకారం చేయము, మహమ్మద్ అనేవాడు తన శత్రువు ప్రాణభీతితో రక్షణకోసం వస్తే డబ్బూ ఆహారమూ యిచ్చి తప్పించుకు పోవటానికి సాయపడ్డాడుట, అలాగా మాకు ద్రోహం చేసినవారికి గూడా ఉపకారమే చేశాము అని దీర్ఘం తీశారు అని నవ్వింది.

హిమూ అన్నాడు, ధృతరాష్ట్రుడు పుట్టు గుడ్డి అలాగే మీరంతా పారనోయియా అనే మానసిక రుగ్మతతో పుట్టారు, నేను ఉన్న సంగతె చెప్పాను, అతిశయోక్తి యెక్కడ వాడాను.

వాడకేం? మీ పూళ్ళు అందరూ అన్నదమ్ములు కొట్టుకోరేం, సత్యకాలపువాళ్ళలాగా వున్నారు! అని ముక్కుమీద వేలు వేసుకున్నారట, మరో దానిమీద వేసుకోలేకపోయారు అని వెటకారం చేసింది.

మరో దానిమీదంటే, దేనిమీదా? అనడిగాడు హిమూ.

సరస్వతీనది సన్నగిల్లి, గంగా యమునా నదులమధ్య అంతర్వాహినిలాగా ప్రవహిస్తున్నదట, అలాగా మీ ముగ్గురు సోదరుల మధ్యా అంతర్వాహినిలాగా విడిబడాలనే అయిడియా ప్రవహిస్తున్నది, దేనిమీదనా బుజ్జిలాగా మొహంపెట్టి అడుగుతున్నారూ, మరే వెన్నబెడితే మింగలేరు వేలు బెడితే కొరక

లేరు, బేబీ, మీరు ఫార్మలిస్ట్, సంఘానికి మొహంమొత్తి పోతుంది, తెలియనట్టు నటించటం అరవై నాలుగు కళలలో ఒకటి, చోరత్వం గూడా కళే, మీ తండాతండా అంతా నటించటంలో పేరు పొందారు.

నీకూ ఇగో పెరిగిపోయింది, మెత్తగా తన్నాలి నిన్ను అని అభినయించాడు హేమా.

యేది యేది వీరపురుషా! నీ ప్రతాపం యెవడికి తెలియనిది? యెదురుగా నిలబడి మీ తల్లి తిట్టిపోస్తే నోరెత్తని శూరా! మరో స్త్రీ నోరు బారేసుకుంటే నేను వినలేక నాలుగు తన్నరేం, చెంపలు వాయించరేం అని మొత్తుకుంటే అలా చేస్తే యేమిటి లాభం మతిలేని మనిషితో తిట్టనీ, ఆడదానిమీద చెయ్యి చేసుకున్నానని నాకే చెడ్డపేరొస్తుంది అని నవ్వుతూపోయి మతిలేని దాన్ని వాటేసుకున్నాడీ శూరుడు, అని విరగబడి నవ్వింది హేమీ.

హేమాకి పౌరుషం పొడుచుకొచ్చి హేమీ మీదకెళ్ళాడు.

ఊఁ తన్నాలి, ఆగారేం? అన్నాది హేమీ.

దేవేంద్రుడు చూసి నవ్వుతున్నాడు, లేకపోతేనా?

దేవేంద్రుడు చప్పట్లు కొడుతూ నవ్వుతూ వచ్చాడు.

వా వా చాలా సొంపుగా వున్నది వాగ్యుద్ధం కొట్టుకోండి, కనిదీరా కొట్టచ్చు. కాక్‌టెయిల్ అనుకుని స్ఫటికపు పాత్రలోని అమృతం సేవించారు, నేను అడ్డుపడను, కత్తులు, కఠార్లు, రైఫిల్, గ్రెనేడ్, పిస్టల్ యేవి వాడినా దెబ్బలు తాకవు, గాయాలు కావు, మృత్యువూ రాదు, పోనీ వజ్రాయుధంతో

హేమీని నేను చితకతన్నానా అని నవ్వితే కిరీటం, నగలూ, దుస్తులూ ధగధగలాడాయి, కుండలాలు కాంతులు వెదజల్లాయి.

గుండాలచేత కొట్టించే తత్వంగాదు నాది, నేను జంటిల్ మాన్ని. నాన్ వైలెన్సు మెచ్చుతాను, హేమా అన్నాడు.

ఆహాహా! గూండాలచేత కొట్టించరేమోగానీ హేమాగారూ! శరపరంపరగా తిట్ల వర్షం కురిపించండి అని మీవారిని ప్రోత్స హించి మటుమాయం కాగలరు, గూండాలకి వైలెన్సే ముక్కువ, అన్నది హేమీ.

నాలుకను హద్దులో పెట్టుకో అన్నాడు హేమా.

చూశారా యీ న్యాయం ఇందా్రజీ! మానసికంగా దైహి కంగా యెన్ని హింసలను భరించానో, నన్ను హింసలకు గురి చేసి తను ఆనందించేవాడు, తన నాలుకా హద్దులో ఉండేది గాదు, నేనేల హద్దులో వుంచుకోవాలి?

అక్కర్లేదు హేమీ, వాగ్యుద్ధమే రంజుగా ఉంటుంది, రహస్యాలన్నీ బైట బడతాయి, కానీ,

దేవేంద్రుని మద్దతుతో హేమీ హేమామీద చేతికందిన ఆయుధమల్లా విసరసాగింది, తుప్పు పట్టినవి గూడా వాడింది, నాటుబాంబు, ఛురికీ, వేట కొడవలి, కూరలు కోసే కత్తి, మాంసంకోసే కత్తి, బాకు, బల్లెం, చాకు, యీటె బరిశ, శూలం, కాగడా, బండరాళ్ళు దుమ్ముధూళి, రోకలి, కత్తిపీట మొదలైన వన్నీనూ.

మీ వాళ్ళందరి కాళ్ళూ గడిగి నెత్తిన చల్లుకోమనలేదూ నన్నూ? నా అవసరానికి డబ్బులేదని మొండిచెయ్యి చూపించి

మీవాళ్ళు రాగానే కోశాగారం తెరిచి, వచ్చినవారందరికీ కవ కాభిషేకం చేయలేదూ, వచ్చినట్టు పడివుండు, నేను నీకు చేయగలిగిన మంచి అంతా చేస్తా అనలేదూ, మంచి మాటకారి, నేర్పుగా అన్నీ తప్పించేసి నీకు అసూయ అనుకుంటారు, బావుండదు, నువ్వు మా యింట్లో పెళ్ళికి హాజరై, పూసుకు తిరుగుతూ, అన్నీ పన్లూ అందుకు రా, నాకు తలవు లేదు అని నన్ను బలవంతంగా పంపలేదూ, అన్నిటికన్నా దారుణం, నన్నవమానించిన ప్రతివ్యక్తినీ మీరు గౌరవించారు, వాళ్ళను గురించి జాలిగా దయగా మాట్లాడుతూ, గతం నాస్తి అనుకో వాలి, ఆ అవమానాలన్నీ మరిచిపోవాలి, నేను నిర్ధనురాలినని గుర్తు చేస్తూనే వున్నారు, గరుడాళ్వారులాగా యింట్లో తిరుగుతూ, నిన్ను మావాళ్ళు గౌరవంగా చూడలేదూ? అని పరాకుగా చూచేవారు గాదా, బాగా చాకిరీలో పెట్టటం గౌరవమా? అని వురిమింది.

ఇంద్రుడికి విచారం గలిగింది.

నువ్వు చేసే పనులకు, నీ ఆశయాలకూ నేనెందుకు మూల్యం చెల్లించాలీ, నువ్వు పొసెసివ్, న్యాయంగా చూస్తే నామీద మీకెవరికీ అధికారం లేదు అంటూ మాటల యీటెలు విసిరింది.

ఇంకా తప్పులన్నీ బైట పెట్టేటట్టున్నది, సాటి మగవాడిని నోరెత్తకుండా చేస్తున్నదే హేమీ. హేమా నోయిబడిపోయినట్టు చూస్తున్నాడు అనుకుంటూ యింద్రుడు మరోవేపు వెళ్తుంటే వెనకనించి టపాకాయలు పేలుతున్నట్టు, తారాజువ్వలు వేస్తున్నట్టు మాటలు వినపడుతూనే వున్నాయి.

మరికొన్ని వ్యాఖ్యానాలు విని ఆనందించాడు స్వర్గాధిపతి ఇవీ దేవదానవయుద్ధాలే దేవతలు అంటే ధర్మపథాన వెళ్లేవారు దానవులంటే, ఆవేశపడి సత్యం గుర్తించక పోరాడి బలాబలాలు తేలుద్దామనుకునే వారు. పోరాటమెందుకు హక్కులకోసం వస్తుంది వర్గపోరాటమూ అంతే హరిని మృత్యువును గెలిచే పానీయ మేదైనా వున్నాదా! అనడిగారుట దేవదానవులు వారు అన్నదమ్ములే.

పాలసముద్రం చిలికితే అమృతం లభిస్తుంది అందత తేలిగ్గా పైకిరాదు. చిళ్ల పెంకులు, నవరత్నాలు విషం కోరికలు తీర్చేకల్పవృక్షం, ఐరావతం, వుచ్చైశ్రవం అనేగుఱ్ఱం, ఆహ్లాదంకలిగించే చంద్రుడుబాగా ఆకర్షించే లక్ష్మివస్తాయి. అసలు చిలకటమే కష్టం మందరపర్వతం కవ్వంగాపెట్టి, వాసుకిని తాడుగా చుట్టి చెరోవేపు పట్టుకుని చిలకాలి యేదైనా విషతం వస్తేనేను సాయపడతాను వచ్చినవాటిని చూసి భ్రమ చెందరాదు ఇంకా చిలకాలి అమృతభాండం పైకివస్తుంది. దాన్ని తెచ్చుకోవాలి అసలు కష్టం అక్కడే వస్తుంది. ఒక అందమైన స్త్రీ మీమతులు పోగొట్టేందుకు వస్తుంది మతిపోయి, అమృత భాండం దానికందించరాదు. అన్నదమ్ములే పంచుకోవాలి మృత్యువులేనివారౌతారు. ఆస్త్రీకి ఏశమైనావా అది మిమ్మల్ని మోసగిస్తుంది. విభజించి పాలించుచు అనే సూత్రం వాడి, మీలో మీకు వైరం పెడుతుంది. అదే మొదలు దేవదానవయుద్ధాలు వస్తూనే వుంటాయి అని నవ్వి హరి వార్నింగిచ్చాడు ఆస్త్రీని చూసి మోహపడద్దు హెచ్చరిక యెటు పోయిందో దానవులు మోహినికి అమృతభాండం అందించారు

సురలు అసురులు అనే పేరు పొందారు శాశ్వతంగా సురతాగ గరిగినవారు సురలు అదిలభించనివారు అసురులు.

భూమిమీద్దా దేవదానయుద్ధాలలాంటిని, మొదటి ప్రపంచ సంగ్రామం, సెలెనియర్. వార్ హండ్రెడ్ యియర్స్ వార్, రెండవప్రపంచసంగ్రామం, కొరియా యుద్ధం బోయర్‌వార్, క్రిమియన్‌వార్, నియత్నాన్‌వార్ నేషనల్‌మువేమెంట్ అనే పేరుతో జాతివిముక్తికి యుద్ధం దాస్య శృంఖలలు తెంపటానికి యుద్ధం.

చిత్రమేమనాగా దానవులూ అప్పుడప్పుడు గెలిచి భూమి నాక్రమించి, సింహాసన మెక్కుతూ వచ్చారు అలా యెందు కవుతుందంటే తెలివి తక్కువగా తమలోతాము కలహించి, అమృతభాండమంటి స్వేచ్ఛను పరులకందిస్తారు. అంతఃకల హాలవల్లనే అమృతభాండం చేయిజారిపోతుంది. అని నవ్వు కుంటూ స్వర్గవీధుల వెంటతిరుగుతూ మరికొన్ని సూయిసైడల్ స్క్వాడ్ యుద్ధాలు, అంటేమనిషిబాంబులు శత్రువులను తిట్టి, తాము తిట్లుతింటారు, చూశాడు, పుణ్యం ఖర్చయిపోయి భూమి మీదికిరాలి పోయేవారని చూశాడు.

కొద్దిదూరంలో మబ్బుల మధ్యనించి, వీడియోఫిల్మ్ షూటింగ్ జరుగుతున్నట్టు మంచి సీను కనిపించింది. లక్ష్మి సరస్వతులేమో అన్నట్టున్నారిద్దరు స్త్రీలు చిన్నామె తానే సరస్వతి నన్నట్టు పెద్దనవల చదువుతూచదువు తున్నచోట

వేలుంచి పుస్తకం పట్టుకుని నడుస్తువచ్చింది, పెద్దామె తాను భాగ్యశాలి నని తెలియటానికా అన్నట్టు ఫెళఫెళలాడేపట్టుచీరా, రవికాధరించింది మెడకుకంఠసరులు గజ్జెలపట్టెడ, నానూ, ముంజేతులకు మురిడీగొలుసులు పెద్ద యెర్రని కుంకుమ వేలుముడీ చాలాభాగం జుట్టువెరిసింద, తనను గమనించకుండా తన ముందుగా పోతున్న చిన్నామెగర్వపోతులాగా తోచింది. దీనిగర్వందింపేయాలి అనుకున్నది కబంధహస్తం లాంటి చెయ్యిజాపి పిలిచింది,

ఇటాస్!

చిన్నామెవచ్చి యెదురుగా నిలబడింది.

ఇక్కడి కెలారాగలిగావూ? రివాజులు లేకపోగా అనాచారం, పెద్దలను ధిక్కరించటం, లేద విహితమైనవిగానీ, శాస్త్రానుసారంగా గానీ నీకెమీ జరగలేదు. యెలా మెట్లెక్కగావూ? చూడనట్టూ యెరగనట్టూపోతానేం నేను తెలియదు నీకూ? దాష్టికం చూపుతు అడిగింది.

మీకూ లోగడ యేమీ తెలియనట్టు మాట్లాడారె లోకమంతా కోడై కూసింది మీచెల్లెళ్లు వారి సంతానంలేకిగా అంచారుదు ప్రచారం చేశారు వినిఉండీ, తెలియనట్టు మాట్లాడితే, అబద్ధాలాడనట్టుగాదూ. అసత్యమాడేవారిని మొయ్యలేనన్నది భూదేవి ఐయామ్ యినొన్సెంట్ అంటున్నారేమో ప్రివేదిక్ పిరియడ్ నించీ చేతనైనట్టు తంతులు జరుపుకున్న వారూ యిక్కడికే వచ్చారు. వేదకాలంలో సూత్రధారణ అనేదిలేదనీ యేదాపూల తీగవేత్రికీమెడకూ చుట్టుకునేవారనీ, మీకన్నకొడుకు చెప్పాడు శాస్త్రాలేమో విత్తం ఖర్చుచేయుమనీ పాంప్ చూపించమనీ చెపు

తున్నాయన్నాడు మీ అబ్బాయి. బిడ్డల్ని కనదలుచుకుంటే అందరికీ చెప్పి మేవక్కర్లేదట రెక్కలకష్టం చేసి, కాయకష్టం చేసి కూడబెట్టినదంతా, చమటోడ్చి దాచినదంతా, రీచువల్స్‌కీ రివాజులకీ ఖర్చుచేయించారుట పెద్దలు దైవానికి వెరిస్తేచాలు ధర్మమార్గాన వెళ్ళేచాలు, విశ్వాసంకలిగి వుంటే చాలు కర్తవ్యం తెలుసుకుంటేచాలు నల్లధనం వుంటేపాంప్ చూపేవాడట అని థాటీగా చెప్పింది. పెద్దామె తలతాటించించి,

ఇదేం ధర్మం? నాకువెరవకుండా పోతూ నన్ను చూడనటుపోవటం నన్నుమానించటానికే పెద్దల నవమానిస్తున్నావు. మొదటినించీ అదే పనిచేసు సంఘాన్ని యెదించావు నిన్ను నరకానికి పంపాలి అదిన్యాయం, ఇక్కెడికెలారానిచ్చారూ గేట్లు లేవెమో. నిచ్చెనెక్కివస్తున్నప్పుడే కిందికి తోసేయాలి, అన్నది పెటకారంగా,

చిన్నామె నవ్వింది, యెవరు అవమానానికీ, నిందలకీ దారిద్ర్యానికి గురిఅవుతారో, వారికి దైవము దర్శనమిస్తాడట, గోపికా వస్త్రాపహరణానికదేట అర్థం, ఉపనిషత్ సారాన్ని వ్యాస భగవానులు కథలరూపంలో చెప్పారట, ద్రౌపదీ వస్త్రాపహరణానికీ అదే అర్థం, కుచేలోపాఖ్యానికీ అదే అర్థం చాలా యివ్వదలచి మొదట దారిద్ర్యం చవి చూపిస్తాడట దైవము, యెంత వయసు వచ్చినా పట్టుచీరలూ, నగలూ, హోదా గౌరవమూ అవేనా కోరేది? దైవాన్ని చూడాలని వుండదా? యెవరినో ఒకరిని దూషించనూ, తప్పు పట్టనూ, అసత్యమాడనూ చేస్తే దైవదర్శనం కాదు, ఆ అనాచారిని పెళ్ళాడావంటే బావిలో దూకుతానని పుత్రుని భయపెట్టారుట మీరు, ఇక్కడ

దూకేందుకు బావి లేదు, దూకారంటే భూమిమీదే పడతారు అని నవ్వుతూ వెళ్ళిపోయింది చిన్నామె, పొగమంచు దట్టంగా ఆవరించి పెద్దామెకేమీ కనబడలేదు, మూతి విరిచి గొణుక్కున్నది పెద్దామె, వినిపించుకోకుండా వెళ్ళిందే, నేనలా అనలేదు, మా అబ్బాయి అబద్ధమాడాడు.

స్వర్గాధిపతి తలవంకిస్తు, నవ్వుతూ మరోవేపు వెళ్తూ అందచందాలు, స్త్రీమత గలవారిని చూస్తు, ఇక్కడికొచ్చి నా రాగద్వేషాలు వదలవన్న మాట, అదీ నిజమే, వశిష్ఠ విశ్వామిత్రులంటి హేమా హేమీలే వివాదానికి దిగారు.

## 5

తల వంచుకుని వస్తున్న స్వర్గాధిపతికెదురుగా ఒక హేమీ వచ్చి రండి, రండి, స్వర్గాధిపతీ! తీర్పన్నా యివ్వాలి, శాపమన్నా యివ్వాలి తప్పదు, రంభకు శాపమిచ్చారు, వియద్గంగ భూమిమీద పట్టటానికి మీరే కారణం, యక్షునికిచ్చారు, ఆ కథ మేఘసందేశమనే కావ్యానికి సాయపడింది అన్నది.

ఇంద్రునికి చాలా ఆనందం కలిగించి సింహాసనమల్లే వున్న ఒక మేఘంమీద కూచున్నాడు.

హేమా హేమీ చెరోవేపూ నించున్నారు.

మొదట నీ వర్షన్ విందాము అని హేమీవంక చూశాడింద్రుడు.

హేమ చంద్రునికి యిక్కడికి వచ్చే పనిలేదు యింద్రాజీ! భూమిమీదే స్వర్గం సృష్టించుకోగల స్త్రీమత వున్నది హేమాకి,

వాళ్ళ ఋషి విశ్వామిత్ర బ్రహ్మర్షే, అదే మెంటాలిటీగూడాను ఆ మాటకొస్తే, ఇక్కడా నన్ను డామినేట్ చేయటానికి వచ్చి వుండాలి, తన యిచ్ఛ వచ్చినట్టు తానుండగలడు. ముఖ్యంగా స్త్రీలని బై హుక్ ఆర్ క్రుక్ అటిచిపెట్టి వుంచగలడు, నవ్వుతూ వోడించగలడు, అదే ఆయన స్వర్గం, భూమిమీద మళ్ళా పడతా నేమోననే భయమే లేదు హేమాకి, నేను బాగా స్టడీచేసే చెప్తున్నాను, ఇక్కడందరూ సమానులే గదా స్వర్గాధిపతీ, నన్నణిచి వుంచ వీలులేదు, డామినేట్ చేసేందుకు వీలులేదు, ఇక్కడా కలి దప్పికలు లేవు, సెక్యూరిటీ అక్కర్లేదూ స్వర్గం క్రైమ్ ఫ్రీ, కాదా స్వర్గాధిపతీ? అనడిగింది.

అవును హేమీ! నీవు చెప్పినవన్నీ నిజమే యెట్లా డామినేట్ చేశాడో తెలుసుకోవాలని కుతూహలంగా వున్నది.

థాంక్స్! యిండ్రాజీ! భూమి మీద నా వర్షన్ వినాలని వుత్సాహం చూపినవారే లేరు లెటెలోన్ నాయిబ్బందులు. యు ఆర్ సింపథెటిక్ అని దణ్ణం పెట్టింది హేమా.

కానీ మరి అని ప్రోత్సాహమిచ్చాడు స్వర్గాధిపతి.

మొదట డామినేషన్ నా బ్రెయిన్లో వున్న పథకాల్నీ ఆలోచనల్నీ తోలేసి, తన ఐడియాస్ నాతలలో దూర్చటం.

యేమని ఆలోచించేదానివీ, యేమిటా ప్లానులూ?

తర్వగా ఒడ్డునబడే ఆలోచనచేశాను కాని వూబిలోకి కూరుకుపోయే ప్లాను నా తల్లోకెక్కించాడు సూది మందులాగా. ఇద్దరి పథకాలూ తారుమారై తన చేత చిక్కాను అంతా తను చెప్పినట్టు చేయాలని ఆంక్ష కూడూగూడూ సెక్యూరిటీ కావాల్సి వచ్చి విన్నాను.

అది సర్వసాధారణం హేమీ: మరోటి చెప్పాలి.

ఐ. సీ. ఇంద్రాజీ: రిప్రొడక్షన్ చేయగూడదంటూనే పిల్లల్ని కని పెంచి, వారిని తన ఆశయాల ప్రకారం పెంచాడు, తల్లినైనా నా పిల్లలమీద నాకు కించిత్తు అధికారం లేదు, అది డామినేషనే, అది రెండోది.

అదంత ధర్మబద్ధంగా లేదు ఒప్పుకున్నా.

థాంక్స్ యిందాజీ: ఒక్క విషయంలోనన్నా నావేపు మాట్లాడారు, యేదో లౌక్యం ఉపయోగించి వారిని చూచిరా, వీరిని చూచిరా అని తరిమాడు, తీరా వెళ్తే వారు నన్ను గుర్తించరు, బాగా హర్ట్ చేసి పంపేస్తారు, అంతటితో నన్ను వదిలితే బాగానే వుండు యిందాజీ, కాని మళ్ళా తరిమితే, వాళ్ళ యెరగనట్టు మాట్లాడారు, యెందుకొచ్చిందన్నట్టు చూచారు: నొవ్వనాడారు కించపరిచారు అని చెప్పక తప్పలేదు అప్పటికి.

అప్పుడేదో పొరపాటు జరిగిందట, నువ్వెవరో వారికి తెలియదుట, నేను చెప్పాను గనక తెలిసిందట, సారీ చెప్పారు మళ్ళా పంపమన్నారు, ఈమాటు గౌరవంగా చూస్తామన్నారు, నువ్వు పోయి రావాలి లేకపోతే వాళ్ళు హర్ట్ అవుతారు అని మళ్ళా తరిమాడు, అది డామినేషన్ మూడు, ఈ పద్ధతి అత్తారూ, పుట్టింటారూ, పనివారూ పై అధికారులూ అందరికీ వర్తిస్తుంది, వారు కనికరించగానే నేను గ్రహించి దాసోహం అనాలి, పూసుకు తిరగాలట, మొదట చేసినవి గుర్తు చేయరాదుట, గతం గతమే అనుకోవాలిట, అది డామినేషనే, హేమా పకాపకా నవ్వి వూగిపోయాడు, కాదు కాదు యిందాజీ, ఆమె మూర్ఖత్వం గొప్పది అని విశదీకరిస్తున్నది, శాశ్వత విముఖత మంచి

పద్ధతి గాదు, జీసస్ చెప్పినదానికి గుర్తు మొదట ప్లస్‌లాగా వుండి తర్వాత క్రెస్‌లాగా మారింది, పట్టూ విడుపూ వుండాలని చెప్పాను, అది మంచి సలహా, డామినేట్ చేయటం కాదు.

పేర్లకేం నానార్థాలున్నట్టే, పర్యాయపదాలూ వున్నాయి. మీకే వున్నాయి పర్యాయపదాలు దేవేంద్రా సురేంద్రా మొదలైనవి, అలాగే అత్తగారి పుత్రునకు, మామగారి కొమరునకు, బావగారి తమ్మునకు. మరిదన్నకూ, అబ్బాయి నాయనకు, మా నాయనల్లునకు సర్వసంపదలిచ్చి ఆయుష్యమిచ్చీ అనే గేయం నోము నోచి పాడతారు, కాత్యాయనీవ్రతం, చూశారా స్వర్గాధిపతీ హేమకి యెన్ని పేర్లో! అన్నది విసుగ్గా.

తర్వాత తర్వాత హేమీ! అన్నాడు తీర్పుదారు.

పార్టీలకి ఫంక్షన్స్‌కీ తనే వెంట రానీయడు, నా వెంట రాడు, దేవిరిస్తూపోయి ఆఫీసర్ల భార్యల్ని ఆశ్రయించి వాళ్ళ వాహనాల్లో దూరి యిరికిరికి కూచుని వెళ్ళి రావాలి, ఐరావతమంత వాహనం తనకుండగా యిదీ నా గతి, దానిలో అప్సరసలను యెక్కించుకుని తాను పోతాడు, పోనీ యెలాగో చేరాను అనుకుంటే, అక్కడా యీ హేమా వెలిసి, నాపై ఓ కన్నుంచుతాడు, ఇంటికి చేరాక తెలుస్తుందా సంగతి, మర్యాదస్తులైన ఆఫీసర్లు నన్ను పలకరించి, పక్కన కుర్చీలో కూచుని కబుర్లాడటం చూసి వుంటాడు హేమా.

నీ పక్కన కూచుని నీవంకే చూస్తు, నవ్వుతూ కబుర్లాడుతున్నాడే అని నవ్వుతూ మొదలెడతాడు.

నేనాయన్ని నా పక్కన కూచోమని అహ్వానించలేదండీ! మీకూ రెండుపైపలా స్త్రీలున్నారే, వారు అప్సరసలే, నవ్వ

పోయి యెవరి పక్కలో కూచున్నా నేను నిన్నేమీ అనగూడదు, అంటున్న హేమీ ఆవేశపడి హేమాని బాదటానికి పోయింది. హేమా తప్పించుకుంటూ నవ్వుతున్నాడు.

ఇందు)నికి నవ్వు వచ్చింది, కొట్టనీ హేమా, కాక్‌టెయిల్ అనుకుని అమృతం తాగావు, దెబ్బలు తాకవు.

హేమీశ్లేషవాడినందుకు, పక్కన, పక్కలో వేరే అర్థం నవ్వువచ్చింది.

ఇద్దరూ తనను చూసినవ్వుతున్నారని రెచ్చిపోయింది హేమీ గొంతువాల్యూమ్ హెచ్చింది హేమాని తరుముతూ అన్నది.

నేను ఫంక్షన్‌కి అటెండయి, యింటికిరాగానే, వాకిట్లో నిలబడివున్న నువ్వు! నిన్ను చూసినలుగురూ నవ్వలేదూ? అని నొప్పించావా లేదా? నన్ను నవ్వులపాలు చేసింది నువ్వే.

బుసలుకొడుతూ ముప్పైఏళ నాటి విషయాలన్నీ సినిమారీళ్లలాగా కళ్లకు కట్టేట్టు అరవసాగింది హేమీ.

నేనింటి పని చేసుకుంటే, హుందాగావుండటం దరా వెలిగించటం చాతగాదని గేలిచేశావు అదేభాగ్యశాలీ స్త్రీఉద్యోగస్థురాలూ చేస్తే, ఆవిడకి గర్వంలేదు అన్నీ స్వయంగా చేసుకుంటుంది అని మెచ్చావు మీవాళ్ళు ఇన్ డీసెంట్‌గా బిహేవ్ చేసినా ఇన్‌సల్టుచేస్తూ వాగినా అదేమిటనవు దండించవు కాని యెంతమర్యాదగా వున్నా అడిగివున్నా నన్ను తప్పుపడుతావు చెక్ చేస్తావు అదిడామినేషనే ఇంకా చెపితే పక్షపాతమే. అపూపు మీద యిందా)ణీ తప్పులూ దొర్లించసాగింది హేమీ.

స్వర్గధామంలోనూ అదేరివాజూ? ఇంద్రాజీ! ఇక్కడికి రావట మెందుకూ దండగ భూమిమీదే బావున్నాది నన్నుతోలే యండి యింద్రాజీ! మరణాన్తాతివై రాటి అన్నారు ఇక్కడటు వంటి సౌకర్యంలేదు వియద్గంగలో దూకినా లాభంలేదు. మీరిద్దరూ ఒకేజాతి మీనవ్వు చూస్తేవాడి పక్షమేనని తెలిసిపోతున్నది నా మానాన నన్నొదిలేయ్ హేమా! ఒక అప్సరసను చెల్లించి తీసికెళ్లు వెళ్ళేప్పుడు అని అరుస్తూ పరుగెత్తి పోయింది హేమీ.

స్వర్గాధిపతి, యేమంటావు? అన్నట్లు హేమావంక చూశాడు.

చివరికి చివరికి జబ్బుపడ్డాను స్వర్గాధిపతీ! మెదడు పాడైంది. యేంమాట్లాడుతున్నావో, యేమంటున్నావో, యేం చేస్తున్నానో గూడా తెలియలేదు. వయస్సులోనే యవ్వన గర్వం మదగర్వం, ఐశ్వర్యగర్వం కలిసిపొగరెక్కించినై యేదో పోషిస్తున్నా గనక లొంగివుండమనటం డామినేషనే అనుకోండి స్వర్గాధిపతీ కాని భూమ్మీదపడగానే జీవుని అలిషట్ వర్గం పట్టుకుంటుందిట నాతప్పేమిటి? నేను పరమాత్మను కొను గదా. పరమాత్ముడు జీవులనాశ్రయించుకుని వుంటాడని బొద్దం గాబోలు చెప్పింది నేనాయన ప్రతిబింబాన్నే హేమాగూడా పెద్ద అంగలేస్తూ వెళ్లిపోయాడు.

స్వర్గాధిపతిలేచి నిట్టూర్చి మరోవేపు వెళ్లాడు,

దేవేంద్రుడాలోచిస్తూ వరాకుగా వుండినడుస్తు టపాసులు క్రేకర్స్ పేలుతున్న చప్పుడు లాంటిడైలాగులు వినబడితే ఆగి పోయాడు మబ్బులడ్డమున్నాయి

హేమాగొంతులో దాష్టీకం వెల్లడౌతున్నది.

నాతో చెప్పకుండా రాగలిగావే హేమీ. నువ్వు మొదటి నించీ యింతే పెడకట్టె పొరుగింటిపొరుగింటి పోయిరాయివే ఇక్కడేం చేస్తున్నావు? ఓబ్లాక్‌మెయిల్ చేయటంరాదూ మడత పేచీ పెట్టటంరాదు లాపాయింట్‌అసలేతెలియవు డబ్బు గుంజేయటమూచాతగాదు, బెదిరించలేవు దెప్పలేవు మాటకు మాట అంటించలేవు కుక్కినపేనులాగా వుండేందుకు స్వర్గానికిరావాలా భూమ్మీదే యాడవక బోయావూ? డబ్బూబడివడే మార్గంచెపితే నచ్చదు నీకు. అరిందాలాగా, పెద్దకల్లాలులాగా జవాబిస్తావు నీశాంతం చూస్తేనే అరికాలి మంటనెత్తినెక్కుతుంది.

బహుశా అగొంతు ఆమాటాడే తీరు తల్లిదై వుంటుంది అనుకున్నాడింద్రుడు.

నువ్వుగొప్ప వ్యవహర్తవు సర్గంలో వ్యవహారాలతో లావాదేవీలతోవని వుండదే చేతులో సంచీ, దాన్నిండా కోర్టుకాగితాలూ, దస్తావేజులు లాపాయింట్లు నెమలు వేసుకుంటూ కోర్టు కెక్కటం మరిచి, దారితప్పి స్వర్గానికెక్కావేమో. నాగుణగణాలు వర్ణించావు, దానివల్ల నేను దద్దమ్మనని తేలింది. కాని నీగుణగణాలు యేకరువు పెడితే, నీస్వార్థానికీ ధనాశకీ అంతు లేదని తేలుతుంది. మొదట యెవరిల్లు ఆక్రమణం చేద్దామా అని, పిల్లిపాలకోసం వెతుకుతూ చూస్తూ వెళ్తున్నట్లు వెళ్లి ఆక్రమిస్తావు అయిల్లమ్మేడు పోయేవరకూ వదలవు. చివరికి నీవుకట్టుకున్నయింట్లోవుండి దాన్నికాస్తా అమ్మేశావు ఛీ ఛీ అని వికటంగానవ్వింది హేమీ పిల్లలకోసం వదిలావాలేదు. నీఅల్లుడూ మనవడూ నీతత్త్వత యెవల్లైజ్ చేశారు.

యీ అత్తగారు రెండు విషయాలు స్పెషలైజ్ చేసింది. యేదోమిషపెట్టిడబ్బు గుంజుతూనే వుంటుంది యెవర్నో ఒకర్ని నెత్తిసెక్కిస్తుంది.

ఒకసారి ఆమె చెప్పినచోట సంతకం చేశావంటే, పిన్నమా! యికనిన్ను వదలదు పిన్నమ్మా ఇక్కడ సంతకం పెట్టూయిక్కడసంతకం పెట్టూ అని నీచుట్టూతిరుగుతుంది క్షవర మయేదాకా అంతే డబ్బూ వుండదు డిగ్రీవుండదు పిన్నమా.

పెద్దగాలి వీచి మబ్బులు పరుగెత్తిపోయాయి!

దేవేంద్రుడు కంటబడ్డాడు హేమా అరిచింది.

చూడు స్వర్గాధిపతీ! యెట్లాటి దాన్ని యిక్కడికి రానిచ్చావో తల్లిని తప్పుపట్టేదాన్నీ దూషించేదాన్నీ రానిచ్చావు నీతెలివి తెల్లారా నన్ను కన్సల్ట్ చేయకుండా స్వతంత్రంగా అన్నీ చేసుకుంటుందీ పెడకట్టె దీని కంటపైడేనయం కట్టుకున్నవాడు పోయినా, కన్నబిడ్డపోయినా, ఆస్తిపోయినా చివరికిమతి పోయినా నాకాళ్లకే చుట్టుకుని నాకాళ్ల దగ్గరేపడివున్నదా పిచ్చి ముండ నేను నావిలువైన వ్యవహారజ్ఞానం అప్లైచేసి దాన్ని వుద్ధరించాను. అనిషరిమింది.

తప్పమ్మా హేమీ తల్లినిమన్నించాలి జన్మకారకురాలు గాదూ! అనిసాధువచనసాలు పల్కాడు దేవరాజు,

యెవరుతల్లి దేవరాజా! అని అందుకున్నది హేమీ సత్యం మాతా! పితాజ్ఞానం! ధర్మోభ్రాతా! దయాసఖా! శాంతిఃపత్నీ! క్షమాపుత్రః షడైతేమమబాంధవాః! అనినీతి శాస్త్రం చెప్పింది

ఈమెతల్లియా? అల్లునికి సీరియస్‌గావుంటే, జాలీమాలీలేక కళావంతురాలల్లే చేయిఆడిస్తూ, యిప్పుడన్నా యెక్కడే మున్నయ్యో చెప్పాడా? నువ్వడగవేమో. వాడుహరీమంటే నువ్వూ నీపిల్లలూ నాపంచనచేరి, అమ్మా! నాకూ నాపిల్లలకూ తినతిండీలేకుండాపోయింది. అంటావేమో. అనాడునేను నీకేమీ చేయలేను మూల మిప్పుడేవట్టుకోవాలి అన్నది స్వర్గాధిపతి! యీజన్మకారకురాలు. నీదయవల్ల గట్టునబడి సుఖంగావుంటే పరుగెత్తు కొచ్చిందీ జన్మయిచ్చినామె చాలాడబ్బు నీపేర కోశంలో వేశాడటే హేమీ! నాపడిపోతున్న యిల్లుకొను. రిపేర్లకు డబ్బు లేదు అద్దెరాలటంలేదు అని పీడించింది స్వర్గాధిపతి! అంటున్నాది.

తప్పమ్మా నాతోరా! నేను నీకు సెపరేట్‌గా మరో వీధి చూపిస్తా అక్కడ గ్రంధాలయమున్నది ఋషులు కంపోజ్ చేసిన తాళపత్రగ్రంధాలున్నాయి. అని పిలుచుకెళ్లాడు దేవేంద్రుడు.

హేమా మెటికలు విరిచి, పళ్లుపటలాడించింది, అయిం దుడు వదలగానే నీవనిబడతా. అడక్కముందే డబ్బురావాలి. పీఠాధిపతి భిక్ష పెట్టమని అడగడు నేను మంత్రద్రష్టను యెందరికో మంత్రోపదేశం చేశానే హేమీ! డబ్బు! డబ్బు! డబ్బు! అదే మంత్రం అంటున్నది.

కథా నిలయం
శ్రీకాకుళం